శ్రీ మహాకాలీఘలా రాజరాజేశ్వరి

శతకము

13323

శ్రీరస్తు

శ్రీమత్కోటిపల్లి రాజరాజేశ్వరి శతకము.

ఇది

శ్రీమత్పీఠికా నగరవాస్తవ్యుండును

సంసేవిత సకలసుకవిజన నికాయుండునునగు

[illegible]య్యాఖ్యకవివర్యునిచే

రచియింపబడి

[illegible]పట్టణనివాసులును

కిల్లగ్గ వేంకటకృష్ణయ్యగారికుమారుండునునగు

వేంకటరామయ్యగారి ప్రేరణచే

విశాఖపట్టణంబున

పిన్నకోట అప్పలనరసింహులుగారి

శ్రీశారదామకుట ముద్రాక్షరశాలయందు

అచ్చువేయించి

ప్రకటింపబడియె.

VIZAGAPATAM
Printed by A. VENKATAREDDI, at the S. S. M
Janaary, 95.

శ్రీ ర స్తు.

శ్రీరాజరాజేశ్వరీశతకము.

శా॥ శ్రీనాళీక భవాంగనాముఖ సురస్త్రీలోక లో
కోపకా। రానంద ప్రముఖాభిలాషముల మోదాయత్త
వై కూర్చుచున్। రాణింజెందు శివాంక భూధరమునం
బ్రావృద్ధనాకార స। న్మానంబంది చెలంగు కోటిఫలి శ్రీ
మద్రాజరాజేశ్వరీ॥ ౧॥

శా॥ శ్రీసోమేశ్వరధామ కోటిఫలినాజెన్నొందు క్షే
త్రంబునం। దాసోమేశ్వరుతో విశేషతర సౌఖ్యానంద
సందీప్తవై। హా సస్ఫూర్తిని గూడి యుండు నిను నేనర్చిం
చి ప్రార్థింతు న। మ్మా సన్మానము లిమ్మ కోటిఫలి శ్రీమ
ద్రాజ రాజేశ్వరీ॥ ౨॥

శా॥ శ్రీమత్కోటిఫలీ పురంబునను సచ్చిచ్ఛాశ్వతా
నంద సౌ। ఖ్యామేయాంచిత భోగముల్గను విరూపాక్షు
న్నివుంగూడి స్వ। ర్భామాసంతతి గొల్వ సర్వమయశుం
భచ్ఛక్తిచే వెల్గుని। న్నామీదం గృపజూడ వేడెదను శ్రీ
మద్రాజ రాజేశ్వరీ॥ ౩॥

శ్రీ రాజరాజేశ్వరీ శతకము.

మ॥ తన తేజంబున సూర్యునిం దన వచోధాటి న్సు
రాచార్యు దా। ననువొంద న్నగు మత్పితామహు ఘ
నాంతాధ్యాపకు న్వేంకటా। ర్యుని సత్యోక్తు శమక్షమా
గుణ సంయుక్తున్ స్మరింతు న్సదా। మనమందు న్నిను
గోరె గోటిఫలి॥ ౪॥

మ॥ తలతు న్మజ్జనకు న్వివేకజనకుం ద్వత్పాద నీరేజ
పా। ర లసద్దివ్యపరాగరాగ తిలకు న్నాగప్ప భూదేవ
తా। తిలకు న్మచ్ఛతకంబు సత్సభల నెంతే హృద్యమై
యొప్ప ని। ర్మల భక్తి న్నినుబోరె గోటిఫలి॥ ౫॥

శా॥ వేదాధ్యాయినిగాను శాస్త్రవితతిన్వీక్షింపగా
లేదు స। మ్మోదంబొప్పగ నాంధ్రలక్షణములం బుద్ధిం బ
రీక్షింప లే। దాదిం జేసి భవన్మహాత్మ్య గణనావ్యాపార
దీక్షా బలో। న్మాదుండ న్నను బ్రోవు కోటి॥ ౬॥

శా॥ గంగాభంగతరంగిణీ విమలరంగత్తుంగభంగా
వళిన్। మ్రుంగన్ లే దలకాశికానిలయు భర్గుం గానగా లే
దు మ్రొ। క్కంగన్లేదు రవిం జతుర్విధపు మోక్షంబు ల్వ
డింగా నుపిం। పంగా జేయుము నాకు గోటిఫలి॥ ౭॥

శా॥ గంగాసాగరసంగమంబున బ్రయాగంగా శిగో

కర్ణషం। దుం గేదారమునం జిదంబరమునం ముందుంగభ
ద్రన్మహా। త్తుంగాగంబులనిల్చి నిన్ను నెలమిం దోరం
బుగ సంస్తుతిం। పంగ లేదటు గోత్రాకోటిఫలి॥ ౮॥

మ॥ కరవిస్ఫారకుఠారకీర్తిజిత రాకాయామినీజార
భా। సుర నీలాభ్రశరీర ఘోరతర రక్షోవార సంహార
ని। ర్భర వేదాంతవిచారసేవక మనోరాజీవ సంచార
నిన్। స్మరియింతున్మదియందుగోటిఫలి॥ ౯॥

మ॥ సురభూమీధరతుల్య ధైర్యధరణీస్ఫూర్జత్క్షమా
ధుర్యదు। ర్భర దేవాహితకామినీజనగళ ప్రాంచత్పన
ద్భృక్ష్మసూత్ర। రమామోచక బాహువీర్య జలధిప్రఖ్యా
త గాంభీర్య నిన్। స్మరియింతున్మదియందు గోటి॥ ౧౦॥

మ॥ కరకంజాతవిరాజమాన పవిరంగ చ్ఛ్యాలనీహా
రభూ। ధరరాడ్వ్యాలపయాలవాల నిజపాద ప్రస్ఫురత్స
ర్వాని। ర్జరకోటీర తటీ సమాఘటిత సద్రత్న ప్రభాజాల
నిన్। స్మరియింతు న్మదియందు గోటిఫలి॥ ౧౧॥

మ॥ అరవిందాశుగ శాత్రవోగ్ర కర దివ్యస్ఫార థ
క్కోద్గత। స్ఫురదారావసమానభీషణ మహాభూరిస్వనం
జారుకం। ధరనీలాభశరీర నానతమరున్నాథాంగనన్ని

న్ను నే। స్మరియింతు న్మదియందు గోటిఫలి॥ ౧౨॥

మ॥ సురరాట్సంచలలోచనానిటలకస్తూరీమిళత్కుం
కుమా। దరణీయారుణకోమలాంఘ్రియుగళన్ ధాత్రండ
భాండోత్కర। స్ఫురదుద్యజ్జఠరన్మనోహర సుధా ప్రా
రోక్తి సంతాన నిన్। స్మరియింతున్మదియందు గో॥ ౧౩॥

మ॥ పరమాకల్పసమంచిత న్నళికళా ప్రాంచద్ఘనా
దభ్రిసుం। దర ధమ్మిల్లను బూర్ణచంద్రవదనన్నాళీక పా
ణిన్ ధరా। ధరకన్యామణి నార్తరక్షణ కళాధారేయిని
న్నిన్ను నే। స్మరియింతున్మదియందు గోటిఫలి॥ ౧౪॥

మ॥ వరచిద్వ్యోమిధరాధిరోహణవిధి న్భాసిల్లభక్తా
ళిహృ। త్సరసీజోర్వరల న్సముల్లసిత సత్కార్యార్థ సస్యం
బు చే। స్వైరబండంగ దయాసుధారస సువృష్టింబర్వు మే
ఘుంబనిన్। స్మరియింతు న్మదియందు గోటిఫలి॥ ౧౫॥

మ॥ వరదానాభయముద్రలందగు కరద్వంద్వంబుతో
దారకా। వర తుల్యాననమందు జంద్రికవలె న్భాసిల్లు తే
నవ్వుతో। సరసీజాత నిభాంఘ్రిరాగరుచితో జానొందు
నీరూపమే। స్మరియింతు న్మదియందు గోటిఫలి॥ ౧౬॥

మ॥ పరశుప్రాసకుఠార పట్టస ధనుర్బాణాసిచక్రా
బ్జము। ద్గరకుంతానల శంఖ వజ్రహలఖడ్గంబు ల్గదా శూ
లము। ల్గ్రమష్టాదశ పాణులం దమర లోక ద్రోహులం
గొట్టు నిన్। స్మరియింతు న్మదియందు గోటిఫలి॥ ౧౭॥

మ॥ సుర భూమీరుహ కాననాంతరమున న్శోభిల్లు
చింతామణీ। వర గేహంబున భద్ర పీఠమున ద్దృక్పర్వంబు
గా నిల్చి భా। సుర భక్తిన్జడదార్లుగొల్వ భువనస్తోమం
బు బాలించు నిన్। స్మరియింతు న్మదియందుగోటి॥ ౧౮॥

మ॥ ధరజన్మించి యశేషదుఃఖములనొందంజాల జా
లంబికే । ల రమాసోదర ఫాలవాగ్జితర సాలాదుఃఖతూ
లాగ్నికీ। ల రహింబ్రోవక జాగుసేసెదిటు మేలానన్ను గ
క్షింపు నిన్। స్మరియింతున్మదియందు గోటిఫలి॥ ౧౯॥

మ॥ అరయ-గాల మితోధికంబగును సౌఖ్యంబుల్విశే
షంబుగా। బరగున్నత్రుకులంబు దద్దయును నన్బాధింపగా
లేదు త్వ। ద్వరనామస్మరణప్రభావమున నే దధ్యంబు ద
ధ్యంబు నిన్। స్మరియింతు న్మదియందు గోటిఫలి॥ ౨౦॥

శా॥ సారక్షీరపయోనిధాన సలిలస్వచ్ఛాంత రుద
న్మణీ । వారద్వీపకలాప సంజనిత బిల్వప్రాంచితారణ

మం। దారద్రుప్రతిమాననీపవనమధ్యస్థైక వాసప్రియా
మారారిప్రియకాంత కోటిఫలి॥ ౨౧॥

మ॥ విలసద్రత్న ఘృణిచ్ఛటాకలిత సద్వీణా స్వినోదం
బుగా। బలుకంజేసి మనోజ్ఞ సన్మధుర వాగ్వైచిత్ర్య మొ
ప్పారగా। బటుభిన్నీల విసీలజేహరుచితో భాసిల్లు మాతం
గి ని। ర్మలభక్తిన్నిను గొల్తు గోటిఫలి॥ ౨౨॥

శా॥ వైరివ్యూహశిరోవిదారణ చణ ప్రాంచ చ్ఛతు
ర్బాహుల। న్సారాంభోజ నిశాతమార్గణమహా న్నైశిత్య
పాశాంకుశ। స్ఫారత్పుండ్ర శరాసనంబు లలరం జానొం
దు ప్రాలేయధా। మారమ్యాంశుకలాప కోటి॥ ౨౩॥

మ॥ నలుమోముల్గల పంకజాసనుడనైనంగాను నీర్మ
మ్మొగం। బుల సేనానినిగాను వేమొగములం బొల్పారు శే
షాహిం గా। నలఘుస్ఫూర్తిని నీదుకీర్తి నుతిసేయ న్నాకశ
క్యంబు ని। ర్మలతద్భాగ్యమొసంగు కోటిఫలి॥ ౨౪॥

శా॥ క్రేపుంబాయక గోవువెంట జను పోల్కెంబట్టి
నైనట్టినా। పాపంబుల్వెడజిమ్మి ప్రీతి మెయిబ్రోవన్రా గదే.
యీగదే। తాపశ్రేణి దొలంగజేయుచు భవద్వాసంబ పే
క్షించివే। మాపున్రేపు భజింతు గోటిఫలి॥ ౨౫॥

మ॥ పలుకుల్వేంబడి నీకు దెల్పితిని మద్భావంబు సిన్మిం
చుద్రై। వలలామం బెదలో స్ఫురింపమిని భావస్ఫూర్తితో
డంగారం। తలు గల్గందగు నానతీయ మరి లేదా యొప్పి
రక్షింపుమీ। మలవిల్దాలుపుకొమ్మ కోటిఫలీ॥ ౨౬॥

మ॥ యవవజ్రాంకుశ శంఖచక్ర హలరేఖాలంకృతం
బుల్సరో। భవ తుల్యారుణము ల్మనోజ్ఞములు నై భాసిల్లు
నీహస్తము ల్భువనత్రాణ పరాయణంబు లవి గావో న
న్ను జేపట్టుమ। మ్మ వడి న్నేబులకింప గోటిఫలి॥ ౨౭॥

శా॥ కాలోన్మత్త వినీలకాసరగళ గ్రైవేయ ఘంటో
ద్భవ ద్వేలధ్వానము నెన్నడు న్వినదు త్వత్కీర్తి స్ఫుర
న్మల్లికా। జాలానర్గళ దివ్యసౌరభఝురీ చంచన్మహద్వీచి
కా। మాలంగ్రాలు వివేకి కోటిఫలి॥ ౨౮॥

మ॥ చలిచేబాధలజెందు మానవులు గంజాతాప్త
బింబంబుదా। కలమింగోరినయట్లనే భవభయం బేనంది ని
న్గోల్చితిం। దోలగంజేయు ముపేక్ష సేయక జగత్పూజ్యా
పరాకైన ను। మ్మలికంజాను గదమ్మ కోటిఫలి॥ ౨౯॥

శా॥ మెప్పుల్గల్గు సభన్శుభంబు లెసగు న్కీర్తు స్వనీతా
ఘుడై। తప్పుంగష్టములెల్ల గీర్తిదిశలం దళ్కొత్తు స్వర్గాప్తి

చే। నొప్పందావకపాదపద్మభజనాప్రోత్సాహ మెవ్వాని
కి। న్మప్పంజాలునొ యట్టివానికిల శ్రీమద్రాజ రాజేశ్వరీ॥

మ॥ గజవక్త్రుండు షడాననుండు భవ దంకంబందు
బ్రోల న్మరు । ద్ధ్వజనాథుండు జతుర్ముఖుండ లరశుంభ
చ్ఛంకరాంకంబున। త్రిజగన్మాతయనం జెలంగు నినుభక్తిం
గొల్చెదంబ్రోవుమ। మ్మ జగద్వ్యస్ఫుట గర్భకోటిఫలి॥ ౩౧॥

శా॥ నీ రేజాతభవాండభాండములు సిర్ణిద్రప్రభావం
బున। న్సారంబా సుఖవృద్ధి జెందుటకు వాత్సల్యంబుచే వ్రే
ల్మిడిన్। ఘోరాగ్నిప్రభబోలు బాణముల సోకుందుల్వాలం
ద్రుంచి వే। మారున్నిష్టుల బ్రోతు కోటిఫలి॥ ౩౨॥

మ॥ మును రాముండును గుంభజుండును మతున్మ
ఖ్యుండును శ్రీరుక్మిణీ। వనితాధీశ్వరుడు న్సుదర్శనుడు నిన్వా
లాయముంగొల్చి తా। రనయంబు న్మారిదంత కీర్తి దనర
న్హర్షంబుతో నేంచి నె। మ్మనమందున్నినుగొల్తు గోటిఫలి॥

శా॥ నానామానవమాననీయము రమానాథాది దే
వాశ్రితం। బానందాక్షయ మోక్షదాయకము నా నాకా
శిలో నన్నపూ। ర్ణానామంబున నెల్లవారలకు నన్నం బి
చ్చుచు న్నంభుస। న్మాసంబంది చెలంగు కోటిఫలి॥ ౩౪॥

మ॥ భవదీయాఖ్యలసంస్మరించు సుజనున్బాధింపఁగా
లేవుస। ర్వ్యాధిధాఘోరి పిశాచపన్నగ రుజావ్రాతంబు లూ
హింపఁగా। రవి దాకంగలదే తమిస్రము కృపా రంగత్త
రంగార్ద్రిసం। భవదృష్టిన్ననుబ్రోవు కోటిఫలి॥ ౩౫॥

శా॥ నన్నుం బ్రోవు ముపేక్ష సేయక భవన్నామా
మృతా స్వాదనో। త్పన్నంబైన సుధైర్యశౌర్యబల మేధా
జ్ఞానవిద్యార్ధసం। పన్నత్వంబు జెలంగగిరి విశలం బ్రాకిం
తు దజ్ఞుల్నను। న్మన్నింపందగులీల గోటిఫలి॥ ౩౬॥

మ॥ సతతంబున్నిజసేవకాళికి నభీష్టప్రాప్తి నొందిం
చుచుం। బతిసామేన వసించి యుండి జగముల్పాలించు నీ
వింకన। న్నతి పాపాత్ముని జ్ఞాన హీనుని వృథావ్యాపా
రముల్సేయుదు। కృతినిం బ్రోవ గదమ్మ కోటిఫలి॥ ౩౭॥

శా॥ పాపాధైర్యవినాశినీ పతి లసద్వామాంగసం
కాశినీ। తాపారణ్యవిభేదినీ సుఖదినీ దైన్యావనామోదినీ।
కాపట్యంబెడజేయుచు న్నము సదా కాపాడ నీ వెమ్మెయి।
న్నాపాలౌ గదవమ్మ కోటిఫలి॥ ౩౮॥

శా॥ సమ్మోదమ్మున మామకోరుతర దోషమ్ము ల్వడిం
దూలఁగా। నెమ్మిం జేయు చభీష్టముల్నిరతము న్నిండారఁగా

నిమ్మహా। యమ్మా బంగరుబొమ్మ శంకరుని కొమ్మా యిమ్ము
గా నెమ్మది। న్నమ్ముం బ్రోవగదమ్మ కోటిఫలి॥ ౩౯॥

మ॥ మదవృత్తి న్విహరించు మానవుల వే మర్దించి భ
క్తావళి। న్సదయేక్షం గని యెల్లకోరికల నిచ్చల్గూర్చి తోని
చ్చుచు। న్ముదమొప్పంగ గదంబకాననమునం బొల్పొందు
నోయమ్మ నె। మ్మదిన న్బ్రోవగదమ్మ కోటిఫలి॥ ౪౦॥

మ॥ సతతామోదకరీ సురావనకరీ సౌందర్యగత్వా
కరీ। జితగీర్వాణవిరోధి రాజనికరీ క్షేమంకరీ శాంకరీ। వి
తతాఘాబ్జకరీ శ్రితాభయకరీ నే వేగ నన్నింక స। మ్మదితో
బ్రోవగదమ్మ కోటిఫలి॥ ౪౧॥

మ॥ పలుకుల్ రాని పతత్రి జాతమునకే పల్కుల్ దగం జె
ప్పన। ప్పలుకే యింపుగ బల్కు బెంచిన నరుల్ ప్రేటించి యా
లింపన। ట్టులె వాటంబన లేని నా నుడువులో టుంబుచ్చకోయ
మ్మ। ప్రేమం బెన్నిసులనిమ్మ కోటిఫలి॥ ౪౨॥

మ॥ దురితాంభోనిధి బాడబంబు కమనీయస్థూలాద్రిదం
భోళిదు। ర్భరశోకానిల పన్నగంబు రురుజావల్లీ లవిత్రం
బునో। ఖ్యరసావేశము సాధుయోగివరహృత్కంజార్య
మంబైననీ। స్మరణంబీయగదమ్మ కోటిఫలి॥ ౪౩॥

మ॥ స్ఫుట కంజాతమునందు బంభరచయంబు ల్లా
లులీలందము। విటునందున్మలినంబురీతిని నెరుల్పొల్గాందు వ
క్త్రంబుపై। నటనంబాడ నృతి ప్రియుంగలసి నానానూన
సద్భక్తిలం। పటులం బ్రోతు గదమ్మకోటిఫలి॥ ౪౪॥

మ॥ శుచియై సంస్తవనీయమై తనరివిస్ఫూర్జత్ప్రపూ
ర్ణార్థదా। యుచతుర్ధ స్వర బిందు నాదయుతమై యుంపాం
చు ద్వద్వివ్యాఘం। ప్రచయం బెప్పుడు సేవ కాళికది గోర
న్నాదు హృత్పద్మముం। బచరించుంగదవమ్మ కోటి॥ ౪౫॥

మ॥ తొలి నేనోచిన నోములన్నియు ఫలోద్భూతక్రి
యాసిద్ధిపెం। పొలయు న్నికరము లౌట నీజననమందుత్పు
ల్లపద్మంబుల। న్వొలి పెట్టంగల నీపదద్వయము సేవింపంగ
నాడెందముం। పలరన్వాహినులెల్ల వారినిధి నొయ్యంజేరు
భంగింగడుం। బలవించుం గదవమ్మ కోటిఫలి॥ ౪౬॥

శా॥ రా రా రా యనిని న్నెపిల్చితిని జేరన్లోముదంబూ
రగా। కోరా కోరినయన్నికోరికెల నీకంగూర్తునంచు న్సు
ధా। పూరాలాపములెవ్వ బల్కెదవొ నాపుణ్యంబు దాన
ప్డిలం। బారం బేది ఫలించు గోటి ఫలి॥ ౪౭॥

శా॥ బల్లస్ఫూషణ వారణాశ్వ సదనోద్యోగ వ్రజా

మ॥ చమరీవాల వినీల చారుకబరీ చంచద్ధిమాహార్య
శు। భ్రమరీచ్యబ్జజ సుందరీ సురఝరీ రాజద్యశోచ్ఛాంకు
రీ। యమరీజాల విశేషతోషణకరీ హర్షాకరీ శాంకరీ। మ
మతంబ్రోవగదమ్మ కోటిఫలి॥ ౫౭॥

మ॥ హరపాదార్చనసల్పనేమిటికి నయ్యబ్జాక్షునా
మామృతం। బురహింగ్రోలగ నేటికేటికవనిం బుణ్యాగ్ర
తంబుండగా। వరగంగానది బ్రుంగనేల ముదమొప్పన్నీద
యందప్పిన। న్మరియున్నాకవిగూర్పు కోటిఫలి॥ ౫౮॥

మ॥ జగతిందాన జపోపవాస యజన స్వాధ్యాయ
ములున్నగా।నగుకృత్యంబులచేత జెందుట కసాధ్యంబై
న నీప్రోలుప। న్నగనిన్గొల్చినవారి సౌమ్మనుచు విన్నం బ్రీ
తినాశక్యమా। మగుడంగొల్వకయుండ గోటిఫలి॥ ౫౯॥

మ॥ కలుషాంభోనిధి మగ్న మానసుడనై కష్టాదిచే
దోడుమా। టలతోడుంగన లేక బ్రుంకి-వగతోడ న్నీపది
కృంచనం। జలమానన్నిడు బ్రోచుపట్లనతులోత్సాహం
బునంబ్రోవుని।ర్మలభక్తిన్నినుగొల్తు గోటిఫలి॥ ౬౦॥

మ॥ జరరా పూరము గాగనే మెసవితి న్నద్యోఘ్ర
తాన్నాదులన్నరుసింబోలె జరించితిం బర ధనాజ్ఞాతా

యతాత్మీసుధ్ర। గ్లుఠదాశామతినై త్వదీయచరణోల్లుం
ఠైక్యసద్భక్తిక। ర్మ్మరునింజేయుము నన్నుగోటిఫలి॥ ౬౧॥

మ॥ కృపమానాంచిత పంకజాయత దళాక్షేక్షుల్లన
ద్భృంగసం। ఘపరిభ్రాజ మలీమసాలకలు వాక్ష్మాధుర్య
గంభీరత। త్రిపురసందోహ విదారణా మితబలో జ్జృంభ
తిక్రియల్సాపును। మ్మపరాకేలనొయమ్మ కోటిఫలి॥ ౬౨॥

మ॥ భువనాశ్చర్యము సుప్రసిద్ధము సుధాపూర్ణోప
మానంబుదే। వవరారాధ్యము సూనృతంబు సగు నీవా
క్సంఘమున్నాదుపీ। న్గవగ్రోలంగ గటాక్షవీక్షణముల న్గ
న్గొమ్మయోకంజసం। భవముఖ్యస్తవనీయకోటిఫలి॥ ౬౩॥

మ॥ ప్రతిభాశాలులవార్య శక్తియుతవై రాజిల్లు ని
న్నాత్మహృ।చ్ఛతపత్రంబులయం దునిల్పిసురభాషాప్రో
క్త ఫక్కింబ్రసూ। నతతింబూజ లొనర్చిమంగళము నా
నాకార్యసంసిద్ధిస। మ్మతితో గాంతురుగాదె కోటి॥ ౬౪॥

శా॥ పాతాళంబునకంట ద్రొక్కిననను భూభారైక
ధౌరేయముం। బ్రీతింగల్గ గజేసినన్వసుభయోద్రేకంబునన్
బిగ్గనం। జేతు ల్రెంట బెనంగి త్వచ్చరణ రాజీవంబులే ప
ట్టెదయో। మాతా వీడగజాలగోటిఫలి॥ ౬౫॥

శా॥ ఎవ్వేదంబుల నేపురాణముల నేయేశాస్త్రము
ల్వ్యాచివా। క్రువ్వంగర్త్రివిభర్త్రివిజ్జగములస్రూపింప ర
క్షింపనో। యవ్వాహర్త్రివినీవ వానినిలయుంబందింపనిన్వే
డెద। న్నవ్వంపుందయ బ్రోవగోటిఫలి॥ ౬౬॥

శా॥ సూరుల్దార్కిక్కిన త్రోవద్రొక్కుచు భవత్పాప
ర్జత్పదాంభోజము। ల్వాకెంగొల్చుచు హృష్టమానసము
నన్సంసారము నోర్చియుచుం। గ్రూరాచారుల చెల్మిబాసి
నిను దజ్ఞత్మిచ్ఛ సేవింతు వే।మారున్నాకోలబాపు కోటి॥

మ॥ మనుధర్మాత్మజుడచ్యుతానుమతినిన్పూజించియా
జిన్సుయో। ధనదుశ్శాసన భీష్మ కుంభభవ రాధాసూను
లంద్రుంచిత। ధృతరాష్ట్రంబుల దాను జెందెనట నీదాక్షి
ణ్యముంగల్గినం। బనిలేవాత్మబలంబు కోటిఫలి॥ ౬౭॥

మ॥ నళినవ్రాతమరందసారము మిళిందంబాను రీతి
న్సభా। స్థలిసభ్యుల్లున ధర్మమూతగాని మించంజూడరే
ధర్మమం। దలఘుక్షేమ గలట్టివారిల సుయోగా భ్యాస
ముంజేసిని। ర్మలమాత్వత్కృపగాంతురి కోటిఫలి॥ ౬౮॥

మ॥ జననీ పుత్రులు దుష్టులైనను మనీషావంతులైన
న్మనం। బునశంకిలేపక సాదరార్ద్రమతిచే బోషింపజేతల్లి

యెం। దునన్నైనంగొలలెల్లద్రోచి యిక నన్నుం గావుమీ
సానుకం। పనునోయమ్మ విరానగోటిఫలి॥ ౨౦॥

శా॥ మోదం బొప్ప వరంబు గోరినను సన్మ్యూజించి
కోరన్వలెం। బోదాకొమ్మని నీవయీవలెను గర్వ్యందిరగా
నిమ్మహిం। గాదన్నన్మరియొండు దైవముగనంగా రాదు
గాయింకన। మ్మాదుర్వాదములేల కోటిఫలి॥ ౨౧॥

శా॥ శ్రీముకుల్మొక్కిన నీకె మొక్కెదను సమ్మో
దంబు చిత్తాబ్జమం। దెకంచెక్కలికాంద్రచకజనకం
తేస్రుకుంచున్నికుంచు। న్నికంబికధ నన్ను బ్రోవుమ
ఘుముశ్రీజ్ఞేసిశర్వార్ధపుం।బ్రక్కందక్కెడుకలి కోటి॥

శా॥ నాకన్నల్గజవక్త్రషణ్ముఖులుమైనాకుండులక్ష్మీ
శుడు।న్నాకున్నామలు నీవుతల్లివి భవన్నాధుండు నాతం
డ్రియా। రాకెట్లుండు భవ ప్రసాదమున సామ్రాజ్యం
బు సత్సంపద। ల్మాకింకన్భవియందు గోటిఫలి॥ ౨౩॥

మ॥ నరజన్మం బతిదుర్లభంబవనిలో నన్సర్వ జన్మం
బులం । బురుషుండౌట విశేష భాగ్యమటుపై భూనిర్జర
త్వంబు మే। లరయంద్వత్పద నీరజాత భజనా వ్యాపార
గుండైనచో। మరివేయేల వచింపగోటిఫలీ॥ ౨౪॥

మ॥ అభయమ్ముం దయసేయుమమ్మ యిటపైనాలస్య
ముం జేయక। మ్మభవేచ్ఛన్మదిరోసి నమ్మితినిజమ్మా నిన్ను
ముమ్మాటికి। న్నభసంధాయినివాగదమ్మ భువన స్తుత్యా
భవత్కీర్తి సా। రభమాశాంతముగాదటమ్మ ననుజేరందీ
సిమన్నించుమ। మ్మ భయభ్రాంతుడనమ్మకోటిఫలి॥ ౭౫॥

మ॥ సటదీశాను జటాకలాపవిలుఠ న్నాకప్రవంతీల
స। త్పటు నాదంబును మందరాద్రి విచల త్పాథోధి భం
గోత్కరో। త్కటసంఘట్టనభీషణారవముద్యత్కంఠార్భ
టిన్మోహలం। పటులై పోల్తురె కాని యీడవు నె(శ్రీమ॥ ౭౬॥

శా॥ ప్రాణింగొట్టుదుమే పరేతవిభునిం బట్టుఘట్టించద
ర్పాట। శ్రేణింగూలగద్రోచి మృత్యువును వే శిక్షింతుమే
యంచుగీ। ర్వాణీపూజితపాద త్వద్భటులు గర్వం బొప్ప
గా నీదుస। న్నానంబుంది వచింత్రుగోటిఫలి॥ ౭౭॥

శా॥ పంకేజోద్భవ యక్షరాజబలభిద్వైశ్వానరాం
భోధిరా। ట్పంకేజాప్తతనూభవప్రముఖ దేవశ్రేణిభూ
తాధినా। ధాంకంబౌ లయవేళ నీవపుడు ధైర్యంబుందీ
భూతావళిం। బంకంబుల్విడజిమ్మిపోతువట శ్రీమ॥ ౭౮॥

శా॥ ప్రాంచత్కాంచనరత్న సంకలిత ఘంటా రా

వముర్వీస్థలి। న్మించంబీటలువారఁ జేయ గరిభిన్నైత న్నమా
గ్రోహణం। జెంచం జేసి యణంతు దుర్ముఖ బలోన్మేషంబు
రౌద్రాకృతిం। బంచాస్యుండలరంగ గోటిఫలి॥ ౭౯॥

శా॥ దండాధీశ్వరివాచు గ సరు భుజాదర్పంబుమా
యించియు। ద్దండాటోపత నాజిజంపవె సుధాంధశ్రేణి
రంజిల్లగ। న్మండుం జెండవెచంపు గండణచి భండుంగుం
డియల్ ప్రీల్చె యో। మాండవ్యస్తవనీయ కోటిఫలి॥ ౮౦॥

మ॥ అరుణుంజంపవె యాజిలో మునుద్విరేఫాకార
తన్రక్తబీ। జురహింగూల్పవె కాళికా కృతినని న్నోధించి
వేచండరో। షరసావేశత గిర్త్రివాసుల భుజాశక్తిన్మహ
త్సౌఖ్యమే। మరకన్లోకము సెందగోటిఫలి॥ ౮౧॥

మ॥ కరమొప్పన్ బెజవాడలో గనకదుర్గానామమూ
పంబుతో। నరుదారం ప్రభవించితజ్జనుల పాపౌఘంబు
లంద్రోచిభా। సురలీలన్విబుధస్తుతుల్దనరగా శోభిల్లుదీవం
చునే। స్మరియింతున్మదినిన్ను గోటిఫలి॥ ౮౨॥

మ॥ వరమాణిక్య ఘృణిచ్ఛటాస్థగిత దీప్యన్మందిరా
శ్రీనమా। స్థిరవాసత్వమునం జెలంగు విలసత్పీఠాపురీ క్షే
త్రమం। దిరవాందం బుమహూతికాహ్వాయములో నిం

పొందు దీవంచు నే। స్మరియింతున్మదినిన్ను గోటిఫలి॥ ౮౩॥

మ॥ అరయం దావక పాదపద్మభజనా వ్యాపారగు
ల్దానవి। స్ఫురదౌదార్యులు గాంచికానగరవాసు ల్నన్ను
తింపన్ దయా। పరకామాక్షియనన్జనించి జనులం బాలిం
తు వీవంచు నే। స్మరియింతున్మదినిన్ను గోటిఫలి॥ ౮౪॥

మ॥ నిరతంబుం దురితంబులం దొరసి దుర్నీతింబ్రవ
ర్తింపస। త్కరుణాపాంగవిలోకనంబులొలయన్ దాక్షి
ణ్యభూమీశుల। న్స్మరియింపన్మధురాపురంబునను మీనా
క్ష్యాకృతింబూనునిన్। స్మరియింతున్మదియందు గో॥ ౮౫॥

మ॥ సురభామాజనము ల్దిగీశవిబుధు ల్శోకింప త్రై
లోక్యదు। స్ఫురదోశ్శక్తిని రావణుం డెలమితో బాలించు
లంకాపురిన్। స్థిరతన్శాంకరినా నెసంగి యఘము ల్త్రుళ్ళ
సితీవంచు నే। స్మరియింతున్మదినిన్ను గోటిఫలి॥ ౮౬॥

మ॥ హరకోపాగ్ని శిఖేంధనాయిత నిజ వ్యాపార
దీక్షాతని। స్ఫురదక్షాధ్వరవాటికాకనకవిస్ఫూర్జన్మణిభ్రా
జిమం। దిరమొందింపవహించి తీవనుచు మాణిక్యాసమా
ఖ్యాకవై। స్మరియింతున్మదినిన్ను గోటిఫలి॥ ౮౭॥

మ॥ ధరణీనిర్జరబాహుజోరుభవ శూద్రశ్రేణి స్వా

ధ్యాయభూ। భరణాంచ త్కృషికత్వ సాధు జనసేవా
వృత్తులొందంగయా। పురిలో మంగళగౌరు కాహ్వాయా
మునం బొల్పొందుదీవంచు నే।స్మరియింతున్మదినిన్ను॥౭౭॥

మ॥ దురితవ్రాతని వారణంబతి సుఖోద్భూతక్రియా
కారణం। బురురుక్సంచయ మారణంబగుచు జెన్నొప్పా
రువారాణసిన్। హరువిశ్వేశ్వరు జెట్టవట్టిన విశాలాక్షీమ
హాభ్రూపుగా। స్మరియింతున్మదినిన్ను గోటిఫలి॥ ౭౯॥

మ॥ గురువిప్రార్చన లొప్ప సజ్జనుల కోర్కుల్మీరు
యోగీశ్వరుల్। స్థిరనిష్ఠం దపమాచరింత్రు శుభముల్ సే
కూరు జేట్పాట్లువాం। పిరివో నేడ సరస్వతీత్వమటగాశ్మ
శానందాల్చునిన్।స్మరియింతున్మదియందుగోటిఫలి ॥౮౦

మ॥ గిరిరాడ్దక్షిణ భాగజాతయమునా గీర్వాణవీచీ
వతీ। హరిదంభో లహరీ నదీత్రయము డాయంగం ద్రివే
ణ్యాఖ్యచే। గరమొప్పారుఝరీతటంబున బ్రయాగంబ్రీతి
గాల్గొన్ననిన్।స్మరియింతున్మదిమాధవేశ్వరిగశ్రీమ॥౮౧॥

శా॥ క్రూరాపార్చరి తిమింగిలాలయ లసద్గోదావరీ
సంగమ। ప్రారంభాపరదిక్కుకు ప్రకటితాధ్వ క్రోశదూ
రస్థలీ। రారాజన్నిధినాథ దిగ్రచిత సద్రత్నచ్ఛటాభర్మ
సం। భారభ్రాజితగేహ కోటిఫలి॥ ౮౨॥

శా॥ క్షీరాంభోధి తనూభవుండాగిఱరు క్షేత్రాప
చారోద్ధత। క్రూరాఘుంబురుల న్నిజాఖ్యదగు భర్గుందా
ప్రతిష్ఠించెన। ప్పారావారనిషంగు చెంగట స్వయంవ్యక్తా
కృతిన్రత్నసం। భారభ్రాజితపీఠిబొల్చితివి శ్రీమద్రా॥ ౯౩॥

మ॥ అవనీనిర్జర మౌళి గౌతము నహల్యా సంగతా
ఘుంబువో। భవదీయాలయపశ్చిమోత్తరదిశంబాకారి గో
టీశునిం। బ్రవహింపంగ బ్రతిష్ఠచేసె బ్రజకున్మోక్షంబు లీ
గంజనం। భవముఖ్యస్తవనీయకోటిఫలి॥ ౯౪॥

మ॥ తొలుతందావక గేహపశ్చిమమునందుంగశ్యప
బ్రహ్మతా। నెలమిస్సిద్ధిజనార్దను న్నిజమనోభీష్టార్థసంసి
ద్ధికై। వెలయించెంబృధివీస్థలిం దపముగావించెన్మహానిష్ఠ
ని। ర్మలభక్తిన్నినుఁగూర్చి కోటిఫలి॥ ౯౫॥

మ॥ క్షణముక్తేశ్వరు నుత్తరంపు దిశకుం గవ్యూతి
మాత్రస్థలం। బునగోటీశ్వరు దక్షిణాశ జనసీభోగానుర
క్తాఘహా। రిణియాతీర్థసమీప వాసివగు నిన్బ్రీతిన్సర్వకా
లంబునే। మ్మనమందుంచి తలంతు గోటిఫలి॥ ౯౬॥

మ॥ పరమోత్సాహమునం ద్వితీయచరణాబ్జాతద్వ
యార్చారతు। ల్ధరణింబెక్కూరు సత్కవుల్శతకముల్గావిం

తురింకేలని। చ్చిరుపొస్తంబన శాకభేదకలనం జెన్నొంద
వేశాకము। ల్మరియుందీనిగ్రహింపు కోటిఫలి॥ ౯౭॥

మ॥ స్థిరభక్తిన్శ్రవ దంకితంబుగ రచించెన్జిహ్వాపై నీ
ఘని। ల్చిరసోదారవచోనిగుంభనల నోళిం బ్రస్ఫురింపిం
పద్వా। చ్చరణార్చారతి శౌనకాన్వయుడు గృష్ణయ్యార్యు
డీప్రాత్తమే। మరకంగైకొనుమమ్మ కోటిఫలి॥ ౯౮॥

మ॥ వినయంబుంగురుభక్తియుంగలిగి యుర్వీందావ
కీనాంకితం। బనయంబీశతనుంబరించెడు మహార్యశ్రేష్ఠ
లాచంద్రతా। రనళిన్వ్యాప్తము భుక్తిముక్తులరు దారంగ
లి వర్ధిల్లుదు। ర్మనముల్ద్వచ్చరణార్చనందగిలి శ్రీ॥ ౯౯॥

మ॥ అమితౌదార్యకు నీకు మంగళము సర్వాదిత్య
మౌళిస్ఫుర। ద్విమలామూల్యమణీ ఘృణీగణసముద్దీప్తాం
ఘ్రిరాజీవకున్। హిమవత్పుత్రికినీకు మంగళము భక్తేష్టా
ర్థసంధాత్రికి। న్నమతన్నీకిదెచేతు మంగళము శ్రీమద్రాజ
రాజేశ్వరీ॥ ౧౦౦॥

సమాప్తము.